రైతు నేస్తం'తో లాభం

వేములవాడ రూరల్, మార్చి 6: రైతు నేస్తం కార్యక్రమంతో రైతులకు లాభం జరుగుతుందని డిప్యూటీ జడ్పీ సీఈవో గీత పేర్కొన్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో సాయికిరణ్, ఏఈవోలు, ఎంపీటీసీలు, మా జీ సర్పంచులు, రైతులు ఉన్నారు.

స్వగ్రామం చేరిన మృతదేహం

కోనరావుపేట, మార్చి 6: కొలనూర్‌కు చెందిన సుదమల్ల శ్రీకాంత్(30) ఇటీవల మలేషియాలో మృతి చెందగా, బుధవారం స్వగ్రామానికి మృతదేహం చేరింది. వివరాల్లోకి వెళ్తే.. సుదమల్ల శ్రీకాంత్ 16నెలల క్రితం మలేషియా వెళ్లాడు. గత జనవరి 22న పక్షవాతం రాగా, అప్పటి నుంచి ఇబ్బందిపడుతున్నాడు. ఫిబ్రవరి 22న కుటుంబ సభ్యులతో వీడియోకాల్ మాట్లాడు తుండగా గుండెపోటు రావడంతో మృతిచెందాడు. ఈ క్రమంలో బుధవారం మృతదేహం స్వగ్రామంచేరగా కుటుంబసభ్యులు బోరున విలపించారు. శ్రీకాంత్‌కు భార్య లహరి, కూతురు తనుశ్రీ(3), కొడుకు శివాన్ష్ (15 నెలలు) ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడే వైస్ చైర్మన్ ఎన్నిక

వేములవాడ, మార్చి 6: వేములవాడ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నికను గురువారం నిర్వహించనున్నారు. అదనపు కలెక్టర్ పూజారి గౌత మి ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నారు. ఉదయం 11 గంటలకు సమావేశ మందిరానికి చేరుకోవాలని కౌన్సిలర్లకు సమాచారం అందించారు. స్థానిక ఎమ్మెల్యే ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా హాజరవుతారని అధికారులు తెలిపారు. ఇక వైస్ చైర్మన్ రేసులో బీఆర్ఎస్ నుంచి మారం కుమార్, కాంగ్రెస్ నుంచి బింగి మహేశ్ పోటీ పడుతున్నారు.

వెజిటేబుల్స్ డే

వీర్నపల్లి, మార్చి 6: రంగంపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వెజిటేబుల్స్ డేను నిర్వహించారు. విద్యార్థులు వేషధారణతో వివిధ రకాల కూరగాయాలు తీసుకువచ్చి, వాటి ఉపయోగాలు వివరించారు. పిల్లలందరూ కూరగాయలు, ఆకూకూరలు తినడంతో పౌష్టికాహారం అందుతుందని హెచ్ఎం ప్రవీణ్ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All
CHANGE OF NAME
★I Adlagatla Ajay Kumar, S/o. Nadipi Rajam, H.No. 3-89/2, Mohan Raopet (Village), Korutla (Mdl) Jagithyal (Dist), Pin: 505453, Telangana (State) changed my name as ADLAGATTA RAJESHAM S/O. ADLAGATTA NADIPI RAJAM.
TTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

భక్తులకోసం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

కోల్‌కతా క్లాత్ ప్లెండల్స్ డెకోరేషన్‌తో మెరిసిపోతున్న ఆలయ ప్రాంగణం

ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ

ముక్కంటి క్షేత్రం శివరాత్రికి ముస్తాబు

- వేములవాడ రాజన్న సన్నిధిలో నేటినుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు
- సుమారు 4లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
- వేడుకల నిర్వహణకు సర్వంసిద్ధం

మహా శివరాత్రి జాతరకు వేములవాడ రాజన్న ఆలయం ముస్తాబైంది. గురువారం నుంచి మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు సిద్ధమైంది. కల్‌కతా పెండల్స్ డెకరేషన్‌తో రూపుదిద్దుకున్న ఆవరణ సరికొత్తగా కనిపిస్తున్నది. ఆలయ గోపురం విద్యుద్దీపాలంకరణలో దేదీప్యమానంగా మెరిసిపోతున్నది. రంగురంగుల దీపాలతో కూడిన శివ పార్వతుల కటౌట్లు, స్వాగత తోరణాలతో ప్రాంగణమంతా జిగేల్‌మంటున్నది.

– వేములవాడ టౌన్, మార్చి 6

విద్యుద్దీపకాంతులతో తిప్పాపూర్ వంతెన వద్ద ఏర్పాటు చేసిన కమాన్

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో యేటా మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. ఈ యేడు గురు, శుక్ర, శనివారాల్లో వేడుకలు జరుగనుండగా రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 4లక్షల మంది భక్తులు తరలిరానున్నారు. అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. నీడ కోసం చలువ పందిళ్లు వేశామన్నారు. క్యూలైన్లోని భక్తులకు తాగునీరు అందించనున్నామని వెల్లడించారు. ధర్మగుండాన్ని శుభ్రం చేసి మంచినీటితో నింపినట్లు చెప్పారు. తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించామన్నారు. 4వేలలీటర్ల సామర్థ్యం కలిగిన వాట ట్యాంకును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భక్తుల ఇబ్బందులు తెలుసుకునేందుకు వైర్‌లెస్ వాకీటాకీలతో అనుసంధానం చేయనున్నట్లు, హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశామని, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్ కోసం స్థలాలను సిద్ధం చేశామని, కూడళ్లలో హైమాస్ట్ లైట్లను అమర్చినట్లు వెల్లడించారు.

లింగోద్భవకాలంలో రుద్రాభిషేకం..

శివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 6 వరకు ప్రాతఃకాలపూజ, సాయంత్రం 6 గంటలకు వేములవాడకు చెందిన 128అనువంశిక అర్చక కుటుంబాలకు చెందిన బ్రాహ్మణులతో ఆలయ అద్దాల మండపంలో దాదాపు 3 గంటల పాటు మహాలింగార్చన,రాత్రి 11: 30 గంటలకు లింగోద్భవకాలంలో స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తామన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భగుడిలో ఆర్జీత సేవలు రద్దుచేశామని చెప్పారు.

పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రి

రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖల మంత్రి కొండా సురేఖ, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం రాత్రి 7గంటలకు, 7.30 గంటలకు టీటీడీ తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు.

వసతులను పరిశీలించిన విప్

రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం చేసిన వసతులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరిశీలించారు. క్యూ లైన్లు, క్యూలైన్లలో గల వసతులను పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణంలోని చలివేంద్రాలు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట ఆలయ ఈవో కృష్ణప్రసాద్, డీఈ మధురఘునందన్ ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు

మహా శివరాత్రి జాతర సందర్భంగా బుధవారం పలువురు ఉత్సవ కమిటీ సభ్యులుగా రాజన్న ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా, నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని సన్మానించి, స్వామివారి ప్రసాదాలు అందించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు.

1,500మంది సిబ్బందితో పటిష్ట భద్రత

వేములవాడ , మార్చి 6: మహా శివరాత్రి జాతర సందర్భంగా 1,500మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. ఎన్నో వ్యవప్రయాసాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శనానికి వచ్చే భక్తులకు ఓపికతో సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. విధులు నిర్వహించేందుకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందితో బుధవారం మహాలింగేశ్వర గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇబ్బందులు తలెత్తితే వెంటనే కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. అనుబంధ ఆలయాల్లోనూ నిరంతరం భద్రత ఉంటుందన్నారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, డీఎస్పీలు నాగేంద్రాచారి, చంద్రశేఖర్‌రెడ్డి, సర్వర్, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

వేములవాడ టౌన్, మార్చి 6: మహా శివరాత్రి జాతర సందర్భంగా పూర్తి చేసిన ఏర్పాట్లను ఎస్పీ అఖిల్‌మహాజన్ బుధవారం పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పోలీస్ బందోబస్తు, వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో మెడికల్ క్యాంప్ నిర్వహించాలన్నారు. చెరువులోని పార్కింగ్ స్థలం మిగిలిపోయిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, ఈవో కృష్ణప్రసాద్, ఈఈ రాజేశ్, డీఎస్పీ నాగేంద్రాచారి, సీఐ కరుణాకర్, తదితరులు ఉన్నారు.

పకడ్బందీ భద్రత ఏర్పాట్లు: ఎస్పీ

తెలంగాణ చౌక్, మార్చి 6: వేములవాడ రాజన్న ఆలయంలో మూడు రోజులపాటు జరిగే మహా శివరాత్రి జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహా శివరాత్రి జాతర సందర్భంగా 1,400మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతర ప్రాంగణం సీసీ కెమెరాల అధీనంలో ఉందన్నారు. సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. భక్తులు రద్దీ పెరిగే నేపథ్యంలో ఎనిమిది పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్రాచారి, గంగాధర్, సీఐలు, ఆర్ఐలు ఉన్నారు.

ప్రముఖులకు ఆహ్వానం

వేములవాడ రాజన్న సన్నిధిలో గురువారం నుంచి మూడు రోజులపాటు జరిగే మహా శివరాత్రి వేడుకలకు రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, సిబ్బంది బుధవారం ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందించారు. జగిత్యాలలో మంత్రి శ్రీధర్ బాబు, ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి విప్ ఆది శ్రీనివాస్ ఆహ్వాన పత్రిక అందించారు. అలాగే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలతకు పర్యవేక్షకుడు నాగుల మహేశ్, ఈవో సీసీ ఎడ్ల శివ సాయి ఆహ్వాన పత్రిక అందించారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

భవిష్యత్ బీఆర్ఎస్‌దే

- కార్యకర్తలు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం
- పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటాలి
- మనమంతా ఒక్కటై.. కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలి
- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- మల్కపేట, రుద్రంగిలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

కోనరావుపేట: మల్కపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, జిల్లా అధ్యక్షుడు ఆగయ్య

కోనరావుపేట/రుద్రంగి, మార్చి 6: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందామని కుంగిపోకుండా, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలంతా కార్యోన్ముకులై సత్తా చాటాలని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదేనని, ఎవరూ అధైర్యపడొద్దని.. అందరం కలిసికట్టుగా ఉంటూ కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని దిశానిర్దేశం చేశారు. బుధవారం కోనరావుపేట మండలం మల్కపేట, రుద్రంగి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తలు సమావేలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కార్యకర్తలంతా ముందుకుసాగాలన్నారు. ప్రతి కార్యకర్తా నిరాశ చెందకుండా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఢిల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే ప్రతి గ్రామంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. గతంలో వినోదకుమార్ ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ స్మార్ట్ సిటీ చేయడంలో కీలక పాత్ర వహించారని గుర్తుచేశారు. కానీ బీజేపీ ఎంపీగా బండి సంజయ్ గెలువడంతో ఎక్కడ కూడా అభివృద్ధి జరుగలేదన్నారు. దేవుళ్ల పేరు చెప్పి.. మత రాజకీయాలు చేయడం తప్ప చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, అమలు కానీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి కాలాయాపన చేస్తుందని విమర్శించారు. మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజ్-9 ఇప్పటికే పూర్తయి ట్రయల్ రన్ విజయవంతమైందని, ఈ విషయంపై అవగాహన లేక కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలనలో మూడెకరాలు ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు అందిందన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రతి రైతు నిలదీయాలని సూచించారు. ఈ నెల 12న కరీంనగర్‌లోని ఎస్ఆర్ ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ, అబద్ధాలతో ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేయడం తప్పా.. వారు కొత్తగా ఏమీ చేయలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో రుద్రంగి జడ్పీటీసీ గట్ల మీనయ్య, కోనరావుపేట ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్‌రావు, వైస్ చైర్మన్లు భూంరెడ్డి, మహేశ్, వైస్ఎంపీపీ పీసరి భూమయ్య, ఎంపీటీసీ మిర్యాల ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు చీటి సంధ్య, గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, నేతలు గంగం మహేశ్, నర్సారెడ్డి, రాజేశం, రాఘవరెడ్డి, సంతోష్, పరశురాములు, మహేందర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం..

కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటాం. ఎవరూ కూడా అధైర్యపడొద్దు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్ గెలిపించుకుందాం. ప్రతీ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. కేసీఆరే సీఎంగా ఉండాలని ప్రజలు ఇంకా కోరుకుంటున్నారు. అమలు ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరించాలి. కార్యకర్తలు ధైర్యంగా ముందుకుసాగుతూ, పార్టీ గెలుపునకు అహర్నిషలు కృషి చేయాలి.

– న్యాలకొండ అరుణ, జడ్పీ చైర్‌పర్సన్

రుద్రంగి: మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అరుణ

200 యూనిట్ల వరకు ఉచితం

వేములవాడ, మార్చి 6: గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు జీరో బిల్ ఉంటుందని కరీంగర్ ఎస్సీ గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో వినియోగదారులకు ఆయన జీరో బిల్లు అందజేసి మాట్లాడారు. గృహ జ్యోతి పథకం మార్చి నుంచే అమలులోకి వచ్చిందని చెప్పారు. 200యూనిట్ల వరకే ఉచితంగా ఉంటుందని, ఒక యూనిట్ పెరిగిన విద్యుత్ రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్‌ను అందించేందుకు తగిన ఏర్పాట్లు కూడా సిద్ధం చేశామన్నారు. ఆయన వెంట డీఈ శ్రీనివాసరావు, ఏడీఈలు ప్రదీప్, శ్రీధర్, ఏఈలు శ్రీనివాస్, సిద్దార్థ ఉన్నారు.

రసమయి పరామర్శ

ఇల్లంతకుంట, మార్చి 6: పొత్తూరులో పీఏసీఎస్ డైరెక్టర్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, జంగంరెడ్డిపల్లిలో రంగు రమేశ్, ముస్కానిపేటలో సామ శ్రీనివాస్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ బుధవారం పరామర్శించారు. ఇక్కడ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, రాగటి రమేశ్ ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రసమయి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

గంభీరావుపేట, మార్చి 6: మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ విద్యాలయం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులు పౌష్టికాహారాన్ని తయారు చేసి ప్రదర్శించారు. సత్తా చాటిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ దాసు, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఎల్లారెడ్డిపేట, మార్చి 6: మొక్కలను సంరక్షించుకునేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డీఈడీవో శేషాద్రి అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లిలో జరిగిన ఈజీఎస్ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కూలీలకు వంద రోజుల పని చూపించడం, నర్సరీలను కాపాడుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఎంపీడీవో సత్తయ్య, ఏపీడీ నర్సింహులు, ఏపీవోలు, ఎఫ్ఏలు, తదితరులు ఉన్నారు.

'ఎల్ ఆర్ఎస్'ను ఉచితంగా అమలు చేయాల్సిందే

- నాడు ఫ్రీ అని.. నేడు ఫీజు వసూలు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- ఆర్డీవో కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో బుధవారం ధర్నాలు చేపట్టగా, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎల్ఆర్ఎస్ నాడు ఉచితమని చెప్పి.. నేడు ఫీజులు వసూలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై వారు మండిపడ్డారు. అనంతరం ఆర్డీవోలకు వినతిపత్రాలు సమర్పించారు.

– రాజన్న సిరిసిల్ల, మార్చి 6 (నమస్తే తెలంగాణ)/ వేములవాడ/ సిరిసిల్ల టౌన్

వేములవాడ: తెలంగాణచౌక్‌లో ధర్నా చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ, లక్ష్మీనరసింహారావు, జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు అరుణ, మాధవి, నాయకులు

● వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్‌ను నాడు ఉచితంగా అమలు చేయాలని ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోర్టులను ఆశ్రయించారని గుర్తు చేశారు. ఇప్పుడేమో 24లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి రూ.20వేల కోట్లు ప్రభుత్వ ఖజానా నింపేందుకు మాట మార్చుతున్నారా? అని మంత్రులను ప్రశ్నించారు. అనంతరం వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీలు చంద్రయ్యగౌడ్, బండ మల్లేశంయాదవ్, బైరగోని లావణ్య, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచరణ్‌రావు, ఆకుల దేవరాజు, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రాంచందర్, నరాల శేఖర్, శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రాఘవరెడ్డి, తీగల రవీందర్‌గౌడ్, రామతీర్థపు రాజు, గోపు బాలరాజు, ఆర్సీరావు, గజానందరావు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కమలాకర్‌రెడ్డి, ఈర్లపెల్లి రాజు ఉన్నారు.

● జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా విజయవంతమైంది. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అంతకుముందు మహాధర్నాలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలు ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అమలులోకి తెచ్చిన ఎల్ఆర్ఎస్‌పై అనేక విమర్శలు చేసిందన్నారు. చార్‌సా బీస్ హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రోజుకో మాట మాట్లాడుతున్నాడని, కేసీఆర్, కేటీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలన్న ఆలోచన ఏమాత్రం లేదన్నారు. ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే ప్రజలకు కాంగ్రెస్‌పై విశ్వాసం పోయిందన్నారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ చెల్లించాలని డిమాండ్ చేస్తే దరఖాస్తుదారులందరి పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఎంపీపీలు పిల్లి రేణుక, పడిగెల మానస, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఆయా మండలాల అధ్యక్షులు, సెస్ డైరెక్టర్లు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్: ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేతన్నలపై కాంగ్రెస్ వివక్ష

- కేటీఆర్ నేతృత్వంలో సిరులఖిల్లాగా సిరిసిల్ల
- బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు సరికాదు
- బ